

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ కమిటీ చైర్మన్ గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్ తదితరులు

ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షల వెల్లువ



ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్‌లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ప్రజా పద్దుల కమిటీ చైర్మన్‌గా నియమితులైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మంగళవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రామకృష్ణ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పురంధర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో మాదాపూర్ శ్రీనివాస్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, చంద్రకాంత్, పోశెట్టి గౌడ్, మంజుల, సంతోష్ బిరాదర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న కమిటీ చైర్మన్ ప్రవీణ్, సభ్యులు, బండి రమేష్ తదితరులు

కూకట్‌పల్లి: బాలానగర్‌లో ఆంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ చైర్మన్‌గా ప్రవీణ్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ సమక్షంలో మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. కమిటీ సభ్యులుగా జగదీశ్వర్ గౌడ్, బైరగోని సుగుణ, లక్ష్మీ నారాయణ, గురుస్వామిలతో ఆలయ ఈవో ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, మోహన్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ పటేల్ గౌడ్, శివ, బచ్చుమల్లి, సంధ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

చర్చిని ప్రారంభించిన బండి రమేష్

కేపీహెచ్‌బీ కాలనీ, మూడవ ఫేజ్, ఎల్ఐజీ ప్లాట్స్ వద్ద నిర్మించిన చర్చిని మంగళవారం బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు జాన్ భాస్కర్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, తూము సంతోష్, దినేష్ కుమార్, శివ, బచ్చు మల్లి తదితరులు పాల్గొన్నారు.

కాలువ పనులు వేగవంతం చేయాలి



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

కూకట్‌పల్లి: వరద నీటి కాలువ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్లపూడి రోడ్డులోని ఇండియన్ బ్యాంక్ నుంచి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో పనుల్లో పురోగతి సాధించాలని కోరారు. అదే విధంగా ఎల్లమ్మ చెరువు పక్కన జయానగర్ కాలనీకి వెళ్లే మట్టి రోడ్డు బురదమయం కావడంతో ప్రయాణానికి ఇబ్బంది కరంగా మారింది. దీంతో కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మట్టితో తాత్కాలికంగా చదును చేయించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజు గౌడ్, షౌకత్ అలీ మున్నా, విష్ణు, నరసింహులు పాల్గొన్నారు.

‘దిశ’ చూపితేనే ప్రయోజనం

- దిశ లేక కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జరగని సమీక్ష
- మూడు నెలలైనా ఏర్పాటు కాని కొత్త కమిటీ



సాక్షి,సిటీబ్యూరో: కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలపై పర్యవేక్షణతో పాటు వాటి అమలు, నిధుల వినియోగంపై సమీక్షించాల్సిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశ నిర్వహణపై సందిగ్ధం నెలకొంది. ఈ కమిటీకి స్థానిక ఎంపీ అధ్యక్షత వహిస్తుండగా... కలెక్టర్ మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. మేడ్చల్‌-మల్కాజిగిరి జిల్లా దిశ కమిటీ మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో విస్తరించి ఉంది. దీంతో ఈ కమిటీకి ఎంపీ ఈటల రాజేందర్ చైర్మన్, కలెక్టర్ గౌతమ్ మెంబర్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

- ప్రతి మూడునెలలకోసారి జరగాల్సిన దిశ సమావేశాలను గతంలో మల్కాజిగిరి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన నేతలు రెండు, మూడు పర్యాయాలు మినహాయించి ఎక్కువగా నిర్వహించలేకపోయారని తెలుస్తోంది. తాజాగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బాధ్యతలు చేపట్టి 3 నెలలు గడవడంతో కొత్త కమిటీ సమావేశం ఎప్పుడనే విషయంపై చర్చ జరుగుతోంది. ఈ కమిటీలో స్థానిక ఎంపీ, కలెక్టర్‌తో పాటూ మేడ్చల్‌-మల్కాజిగిరి జిల్లాలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పురపాలిక చైర్మన్లు, జెడ్పీ చైర్మన్లు, ఎంపీపీలు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు (డీఆర్డీఓ)లతో పలువురు నామినేటెడ్ సభ్యులుంటారు. పాత కమిటీ రద్దు కావటంతో కొత్త కమిటీ ఏర్పాటుకు ఇప్పటికే కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే దిశ కొత్త కమిటీ ఏర్పాటు ప్రక్రియ పూర్తికానున్నట్లు సంబంధిత శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లా, మండల పరిషత్‌ల పాలకవర్గాల పదవీకాలం ముగిసిపోవటంతో ప్రస్తుతం ఏర్పాటు కానున్న కొత్త కమిటీలో వాటి ప్రాతినిధ్యం ఉండదు.

> **త్వరలో కొత్త కమిటీ..**
> పాత కమిటీ రద్దు కావటంతో కొత్తగా దిశ కమిటీ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలోనే త్వరలో కొత్త కమిటీని ఏర్పాటు చేసి సమావేశం జరిగేలా చర్యలు తీసుకోవటానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

చర్చ జరిగితేనే ప్రయోజనం..

ఎంపీ ల్యాడ్స్‌తో పాటు కేంద్రప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, పీఎం ఫసల్ బీమా యోజన, ముద్రా రుణాలు, పీఎం ఆవాస్ యోజన తదితర పథకాల అమలుపై నిర్మాణాత్మకచర్చ జరిగితేనే దిశ కమిటీ సమావేశాలు ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. గత పదేళ్లుగా నిర్మాణాత్మక చర్చ జరగకపోవడంతో అర్హులైన వారికి చాలా వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనం చేకూరలేదు. ఈ ఏడాది నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులకు పరిహారం అందే వీలుంటోంది. దిశ సమావేశంలో ఇలాంటి సమస్యలను చర్చిస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉండనుంది.

మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే గాంధీ



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సత్కరిస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ప్రజా పద్దుల కమిటీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పీఏసీ చైర్మన్ గాంధీని అభినందించారు. కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రఘునాథ్ యాదవ్, పృథ్వీ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం



బీజేపీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

మూసాపేట: భారతీయ జనతాపార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, నియోజకవర్గ కన్వీనర్ శ్రీకర్‌రావు సమక్షంలో జిల్లా పార్టీ కన్వీనర్ మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రాథమిక సభ్యత్వాన్ని బూరుగుపల్లి రామ్మోహన్ మంగళవారం అందుకున్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఓబీసీ మోర్చా నియోజకవర్గ కో కన్వీనర్ సతీష్ గౌడ్, ఫతేనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థలాలను హెచ్ఎండీఏకు అప్పగించాలి



కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ డివిజన్ 9వ ఫేజ్‌లోని 2.75 ఎకరాల పార్కు స్థలం, మలేషియన్ టౌన్‌షిప్ వద్ద ఉన్న 5 ఎకరాల స్థలాలను హెచ్ఎండీఏకు కేటాయించి పార్కులుగా అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వీటి అభివృద్ధి కోసం నాటి మంత్రి కేటీఆర్ చొరవ తీసుకున్నారన్నారు. అనంతరం ఎన్నికలు రావడంతో పనుల్లో జాప్యం జరిగిందన్నారు. పార్కుల కోసం కేటాయించిన స్థలాలను హెచ్ఎండీఏకు అప్పగించటం ద్వారా ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.



టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూము వినయ్ కుమార్, తెల్ల హరికృష్ణ తదితరులు

కట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య

జగద్గిరిగుట్ట: కట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్‌సీపురం సిరిసిల్క్ ప్రాంతానికి చెందిన బత్తిన శిరీష (28) నాలుగేళ్లుగా నానక్‌రాంగూడలోని క్యూ సిటీలో బ్యూటీషియన్‌గా పని చేస్తుంది. అక్కడే జగద్గిరిగుట్ట సోమయ్యనగర్‌కు చెందిన హెయిర్ స్టైయిలిస్ట్‌గా పని చేస్తున్న దైద సూరజ్‌తో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారడంతో ఇరు కుటుంబాలకు ఒప్పించి గతేడాది పెద్ద సమక్షంలో వివాహం చేసుకున్నారు. కట్న కానుకల కింద రూ.2 లక్షలు, 5 తులాల బంగారం అప్పజెప్పారు. అయితే పెళ్లైన రెండు నెలల నుంచే అదనపు కట్నం కోసం భర్త, అత్త మామలు శిరీషను శారీరకంగా, మానసికంగా వేధించడం మొదలు పెట్టారు. పలుమార్లు పెద్దల సమక్షంలో నచ్చజెప్పారు. అయినప్పటికీ వేధింపులు తీవ్రం కావడంతో ఈ నెల 9న రాత్రి శిరీష ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి సోదరుడు విక్రమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కవయిత్రి అనురాధకు విదేశాల్లో సన్మానం



మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌కు చెందిన కవయిత్రి అనురాధను అమెరికా, కాలిఫోర్నియా, శాండియాగోలోని తెలుగువారు సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆమె రచనలు తమలో ఎంతో స్ఫూర్తిని నింపాయని కొనియాడారు. ఆమె కలం నుంచి మరెన్నో రచనలు వెలువడాలని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో చైత్ర లక్ష్మి, కల్యాణి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ చైర్మన్‌కు ..



కూకట్‌పల్లి: తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గోపిశెట్టి నిరంజన్‌ను ఖైరతాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్పారెడ్డి, శ్రీకాంత్ పటేల్, లక్ష్మయ్య, గంధం రాజు, శివ చౌదరి, బచ్చు మల్లి, జ్యోతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



గణనాథుడికి ఘనమైన పూజలు

వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా గణనాథుడు మంగళవారం ఘనమైన పూజలు అందుకున్నాడు. ఆయా కాలనీలు, బస్తీల్లోని వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్‌లు, వివిధ పార్టీల నాయకులు పూజల్లో పాల్గొన్నారు. – కూకట్‌పల్లి(జోన్‌బృందం)



బాలాజీనగర్ డివిజన్, ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్‌లో గణనాథుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్‌లు బాబూరావు, శ్రావణ్‌కుమార్ తదితరులు



ఏఎస్‌రాజు నగర్, మిత్రాహిల్స్ పూజలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు తదితరులు



కబీర్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు



శ్రీ వివేకానందనగర్‌లోని శ్రీలక్ష్మి గణపతి నిలయం వద్ద అన్నదానంలో పాల్గొన్న అధ్యక్షుడు శ్రీనివాసరావు



మూసాపేటలో గణనాథుడిని దర్శించుకున్న బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష బాబూరావు



ప్రగతినగర్‌లోని శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్‌లో వినాయకుడి పూజలో పాల్గొన్న విద్యార్థినులు



గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన ఆంజనేయ నగర్‌లోని అపార్టుమెంట్ వాసులు

డెఫ్‌అండ్ డేమ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేస్తున్న విద్యార్థులు తదితరులు





వైశ్యబ్యాంక్ కాలనీలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

వినాయక లడ్డూ వేలం

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ బీఎంఆర్ రెసిడెన్సి అపార్టుమెంట్‌లో మంగళవారం గణపతి లడ్డూ వేలం పాట నిర్వహించారు. శ్రీనివాస్ చౌదరి దంపతులు రూ.92 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. అదే విధంగా స్వామివారి వస్త్రాలను నామాల శ్రీధర్ 22 వేలకు దక్కించుకున్నారు. శ్రీహరి, గోపి తదితరులు పాల్గొన్నారు.

అడ్రస్ తెలియక పోలీసుల వద్ద బాలుడు



కేపీహెచ్‌బీ కాలనీ: ఇంటి అడ్రస్ తెలియని ఓ బాలుడు ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఒంటరిగా కనిపించడంతో ట్రాఫిక్ పోలీసులు చేరదీసి కేపీహెచ్‌బీ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. ఎస్ఐ సుమన్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం జేఎన్టీయూ సిగ్నల్ వద్ద సుమారు 7 సంవత్సరాల వయస్సుగల బాలుడు ఇంటి ఆచూకీ తెలియక, ఎటు వెళ్లాలో తెలియని స్థితిలో కనిపించడంతో ట్రాఫిక్ పోలీసులు గుర్తించి స్థానిక కేపీహెచ్‌బీ పోలీసులకు అప్పగించారు. బాలుడిని విచారించగా అతడి పేరు నిరూపం, తల్లిపేరు పావని, తండ్రి పేరు అభిషేక్ అని తెలిపాడు. కాలనీ, ఏరియా పేరు తెలపకపోవడంతో పోలీసులు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా అడ్రస్ కోసం ప్రయత్నిస్తున్నారు. బాలుడి కుటుంబ సభ్యులు ఎవరైనా వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఉన్న బాలుడిని తీసుకువెళ్లాలని కోరారు.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన సంఘాలు, నేతలు



ధోబీఘాట్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్‌లు తదితరులు



నివాళులర్పించిన బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి(జోన్‌బృందం): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఆమె వర్ధంతి సందర్భంగా చిత్రపటాలు, విగ్రహాలకు నియోజకవర్గంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. మూసాపేటలో ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్‌లు తూము శ్రావణ్‌కుమార్, పగుడాల బాబురావుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, నోముల సుందర్, శంకర్, యాదగిరి, సత్యనారాయణ, వినయ్, వేణు, సంతోష్, చున్నూ పాషా, సందీప్, సచిన్, స్వరూప పాల్గొన్నారు.



మోతీనగర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న టీజీ జెన్‌కో ఉన్నతాధికారి శ్రీనివాస్ రెడ్డి



జగద్గిరిగుట్టలో నివాళి అర్పిస్తున్న రాష్ట్ర రజక సంఘం నాయకులు వెంకటయ్య తదితరులు

మోతీనగర్ చౌరస్తాలో...

టీజీ జెన్‌కో అకౌంట్స్ ఉన్నతాధికారి కళ్లెం శ్రీనివాస్ రెడ్డి మోతీనగర్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దొరల ఆగడాలను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు.

ఈదమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో....

ఈదమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో ఫతేనగర్ బాలానగర్ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు భిక్షపతి, రజక సంఘం నాయకులు బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ అశోక్, ఎట్టయ్య, శంకర్, భాగయ్య, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, యోగి, సత్తి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.